# ముస్లింలపై బిజెపి ఎంపి కంగనా రనౌత్ అనుచిత వ్యాఖ్యలు

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: పార్లమెంట్ సాక్షిగా ముస్లింలపై బిజెపి ఎంపి కంగనా రనౌత్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు చెదపురుగుల్లా దేశంలో చొచ్చుకుపోతున్న అవినీతికి ముగింపు పలుకుతుందని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు తెలుపుతూ గురువారం పార్లమెంట్ ఎదుట ఆమె మీడియాతో మాట్లాడారు. ఏ వ్యక్తి, సంస్థ లేదా మతపరమైన సంస్థ చట్టానికి, రాజ్యాంగానికి అతీతం కాదని నిర్ధారించడమే వక్ఫ్ సవరణ బిల్లు ప్రధాన సందేశమని అన్నారు. ప్రతిపాదిత చట్టంతో భారత్‌లోని వక్ఫ్ ఆస్తులపై నిర్వహణ మరియు పరిపాలన మెరుగవుతుందని భావిస్తున్నామని అన్నారు. చెదపురుగుల్లా దేశాన్ని తినేస్తున్న అవినీతి ఇప్పుడు అంతమైపోవడం, దేశ ప్రజల అదృష్టమని అన్నారు.


అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక


# లాలూ ప్రసాద్‌కు అస్వస్థత.. ఎయిమ్స్‌లో చేరిక

పాట్నా : అమృత్ తెలంగాణ: అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్‌జెడి చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ అస్వస్థతకు గురయ్యారు. దీంతో చికిత్స నిమిత్తం ఆయన ఢిల్లీలోని ఎయిమ్స్‌లో బుధవారం చేరారు. ఈ విషయాన్ని లాలూ కుమారుడు తేజస్వీ యాదవ్ పాట్నాలో వెల్లడించారు. వీపు, చేతిపై పుండ్లు వచ్చాయని, ఆపరేషన్ కోసం ఎయిమ్స్‌లో చేర్పించినట్లు తేజస్వీ తెలిపారు. లాలూ వెంట రబ్రీదేవి ఉన్నారని చెప్పారు. కాగా, 76 ఏళ్ల లాలూ ప్రసాద్ గత కొంతకాలంగా బహిరంగ సమావేశాలకు దూరంగా ఉంటున్నారు. గతవారం పాట్నాలో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు నిర్వహించిన ప్రదర్శనలో లాలూ పాల్గొన్నారు.


సంపుటి: 01 సంచిక : 182. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శుక్రవారం.04.04.2025 పేజీలు:4, వెల:రూ.1.00


# ఆ భూములపై సుప్రీం ఆదేశాలను పాటిస్తాం: భట్టి

అమృత్ తెలంగాణ: కంచ గచ్చిబౌలి భూముల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పనులను వెంటనే ఆపేయాలంటూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారి చేసిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్పందించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తామని ఆయన అన్నారు. కోర్టు అడిగిన సమాచారాన్ని గడువులోగా పంపిస్తామని తెలిపారు. కోర్టులపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, న్యాయం గెలుస్తుందని చెప్పారు. ఈ భూముల కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరించొద్దని పోలీసులను ఆదేశించినట్లు భట్టి వివరించారు. కాగా, హెచ్ సియుకు సంబంధించిన భూములను స్వాధీనం చేసుకుని చదును చేసుకుందుకు ప్రయత్నిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఆ భూముల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అన్ని పనులను నిలిపివేయాలని ఆదేశాలు జారి చేస్తూ.. సిఎస్ ను ప్రతివాదిగా చేర్చింది. తమ ప్రశ్నలకు సిఎస్ సమాధానం చెప్పాలని న్యాయస్థానం పేర్కొంది.



# 'బండెనక బండి కట్టి' పాటను ఆవిష్కరించిన కెసిఆర్

అమృత్ తెలంగాణ: సిద్దిపేట జిల్లా, మర్కుక్ మండలం, ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో వరంగల్‌లో ఈనెల 27 నిర్వహించనున్న బిఆర్‌ఎస్ రజతోత్సవాల సందర్భంగా ఉమ్మడి కరీంనగర్, హైదరాబాద్ జిల్లాల ప్రజాప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత కెసిఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మానకొండూరు మాజీ ఎంఎల్‌ఎ రసమయి బాలకిషన్ రచించి, గానం చేసిన 'బండెనక బండి కట్టి – గులాబీల జెండ పట్టి' బిఆర్‌ఎస్ రజతోత్సవ పాటను ఆయన ఆవిష్కరించారు. నాటి నుంచి నేటివరకు పార్టీ ప్రస్థానాన్ని పేర్కొంటూ రజతోత్సవం సందర్భంగా పాటలు,



కళారూపాల్ని రూపొందించాలని ఈ సందర్భంగా పార్టీ అధినేత రసమయికి సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ఎంఎల్‌ఎలు, మాజీ మంత్రులు, మాజీ ఎంఎల్‌ఎలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి నేతలకు అది అన్యాయం అనిపించలేదా?: విజయశాంతి

హైదరాబాద్. అమృత్ తెలంగాణ: కంచ గచ్చిబౌలి భూములను గతంలో కొందరు కబ్జా చేయాలనుకున్నప్పుడు బిజెపి నాయకులకు కనబడలేదా అని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ విజయశాంతి ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిసరాల్లో ఉన్న 400 ఎకరాల భూమిని బిల్లీరావుకు చెందిన ఐఎంజీ సంస్థకు 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కేటాయించారని, చంద్రబాబు నాయుడు ఆ భూములను ఇతరులకు కేటాయించడం తెలంగాణ బిజెపి నాయకులకు న్యాయం అనిపించినప్పుడు ఐఎంజీ సంస్థ ఈ 400 ఎకరాల్లో క్రీడా ప్రాంగణం కట్టకుండా ఈ భూమిని కొట్టేయాలని ప్రయత్నం చేసినప్పుడు తెలంగాణ బిజెపి నేతలకు అది అన్యాయం అనిపించలేదని విజయశాంతి ప్రశ్నించారు. 2004లో బిజెపి కూటమిలో టిడిపి ఉన్నప్పుడు ఐఎంజీ సంస్థకు చంద్రబాబు 400 ఎకరాల స్థలాన్ని బదలాయించారని, ఇప్పుడు బిజెపి నేతలు ప్రస్తావించే తప్పులన్నీ అప్పుడు వాళ్లకు గుర్తు రాలేదా అని విజయశాంతి అన్నారు. ప్రస్తుతం ఈ 400 ఎకరాలపై కాంగ్రెస్ ముఖ్యమంత్రులు కొట్లాడి, ఈ భూములను కాపాడి, వాటిని అమ్మి ఆ డబ్బును ప్రభుత్వ ఖజానాలో జమ చేయడం నేరమంటూ తెలంగాణ బిజెపి నేతలు నానాహంగామా చేస్తున్నారని విజయశాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. అవకాశవాద



రాజకీయాలు చేయకుండా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలని తెలంగాణ సమాజం బిజెపి నేతలను నిలదీస్తుందని విజయశాంతి తన ట్వీట్ లో రాసుకొచ్చారు.

# కెసిఆర్‌కు హైకోర్టులో ఊరట


సికింద్రాబాద్. అమృత్ తెలంగాణ: మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. 2011లో నమోదైన రైల్‌రోకో కేసును ఉన్నత న్యాయ స్థానం కొట్టివేసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో 2011 ఆగస్టు 15న సికింద్రాబాద్‌లో రైల్‌రోకో నిర్వహించారు. ఈ క్రమంలో పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా కెసిఆర్‌ను 13వ నిందితుడిగా రైల్వే పోలీసులు చేర్చారు. ఈ మేరకు ప్రజా ప్రతినిధుల కోర్టులో పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో కేసును కొట్టివేయాలం టూ కెసిఆర్ పిటిషన్



దాఖలు చేశారు. రైల్‌రోకో జరిగిన సమయంలో కెసిఆర్ సంఘటన స్థలంలో లేరని ఆయన తరపు న్యాయవాది వాదిం చారు. కెసిఆర్ పిలుపుతోనే రైల్‌రోకో నిర్వహించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం కెసిఆర్ పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

# మంత్రి పదవి ఇవ్వకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా:ఎంఎల్ఎ మల్‌రెడ్డి రంగారెడ్డి


హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తనకు ఒకవేళ మంత్రి పదవి ఇవ్వకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో తన స్థానంలో మరో సామాజికవర్గానికి చెందిన వారిని నిలబెట్టి గెలిపిస్తానన్నారు. ఇప్పటికే మంత్రివర్గంలో తనకు స్థానం కల్పించాలని ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు ఏఐసిసి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్‌ను కలిసి కోరినట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వెల్లడించారు. తనకు కేబినెట్‌లో చోటు ఇవ్వాలని వారికి గతంలో లేఖ కూడా రాసినట్లు ఆయన గుర్తు చేశారు. తనకు మంత్రి పదవి కేటాయించడం ద్వారా రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి దక్కినట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి పది జిల్లాలకు చెందిన నేతలకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఆరు జిల్లాలకు చెందిన నేతలకే మంత్రి వర్గంలో చోటు కల్పించారని, అయితే మంత్రివర్గంలో తనకు చోటు దక్కక పోయినా రంగారెడ్డి జిల్లాలో ఏదో ఒక సామాజిక వర్గానికి చెందిన వారికి మంత్రిపదవి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అందుకోసం అవసరమైతే తాను రాజీనామా చేస్తానని నా స్థానంలో ఏ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇస్తారో చెబితే వారినే ఎమ్మెల్యేగా గెలిపిస్తానని మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రకటిం చారు. అలాగే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు



చెందిన నేతలకు మంత్రి పదవి ఇవ్వాలని ఇప్పటికే పార్టీలో సీనియర్ నేత జానారెడ్డి లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా ఇబ్రహీపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి గుర్తు చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలంటే ఇక్కడ ఎవరో ఒకరు మంత్రిగా ఉండాలని ఎమ్మెల్యే రంగారెడ్డి పేర్కొన్నారు.

# కంచ గచ్చిబౌలి భూముల వివాదం.. అన్ని పనులు ఆపేయండి: సుప్రీం

ఢిల్లీ:అమృత్ తెలంగాణ: కంచ గచ్చిబౌలి భూముల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పనులను ఆపేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వారం రోజులుగా కొనసాగుతున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన భూముల వ్యవహారంపై గురువారం దేశ అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఆ భూముల్లో ఉన్న చెట్లను ప్రభుత్వం జేసీబీల ద్వారా తొలగించడంపై సుప్రీం ఘాటుగా స్పందించినట్లు తెలుస్తోంది. అక్కడ ఇంత అత్యవసర కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా చేర్చింది.



చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని.. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది చాలా తీవ్రమైన అంశమని, అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ ఈనెల 16న చేపట్టనున్న తెలిపింది.

# మతాల మధ్య చిచ్చుపడుతున్న బిజెపి

అమృత్ తెలంగాణ: తప్పుడు సమాచారం ప్రచారం చేస్తూ, వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశ పెట్టడం ద్వారా బీజేపీ దేశంలో మత ఏకీకరణకు దిగుతూ, చిచ్చు పెడుతోందని కాంగ్రెస్ ఎంపీ సయ్యద్ నసీర్ హుస్సేన్ ఆరోపించారు. రాజ్యసభలో వక్ఫ్ బిల్లుపై ప్రసంగిస్తూ ఈ బిల్లు అబద్ధాల ఆధారంగా రూపొందించారని విమర్శించారు.బీజేపీ పార్టీ చాలా కాలంగా తప్పుడు సమాచారాన్ని ప్రసారం తప్పుదోవ పట్టించే కథనాలను వ్యాప్తి చేస్తోందని నసీర్ హుస్సేన్ అన్నారు.ప్రభుత్వం చెబుతున్న వక్ఫ్ ఆస్తులు చాలాకాలంగా వాడుకలో ఉన్నాయని, అవి వక్ఫ్ ఆస్తి అనడానికి అంతకన్నా ఎం రుజువు కావాలని కాంగ్రెస్ ఎంపీ నిలదీశారు. చాలా ఆస్తులు వక్ఫ్ వినియోగంలో ఉన్నాయి. అలాగే దేవాలయ భూములు , గురుద్వారాలు ఆయా మతస్తుల ఆధ్వర్యంలో ఉన్నాయని. పురాతన ప్రదేశాలకురుజువులు, సర్టిఫికెట్లు ఎలా ఉంటాయని సయ్యద్ నసీర్ హుస్సేన్ నిలదీశారు. అధికారపార్టీ అల్లర్లను ప్రేరేపించి తన ఓటు బ్యాంకుగా మార్చుకోడానికి యత్నిస్తోందని ఆయన ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లు 2025 లో పై మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ ట్రిబ్యునల్ నిర్ణయాలను కోర్టులో అపీలు చేసుకునే హక్కు ఉందని గుర్తు చేశారు.

ఈ అంశంపై నసీర్ హుస్సేన్ ఈ వాదనను ప్రశ్నిస్తూ, వక్ఫ్ ఆస్తులపై సవాళ్లను నిరోధించే నిబంధన ఉన్నా.. పిటిషన్లు దాఖలు చేసిన అంశాన్ని గుర్తుచేశారు.అదే సమయంలో హెూంమంత్రి అమిత్ షా జోక్యం చేసుకుంటూ, వక్ఫ్ ఆస్తులపై సివిల్ దావాలు దాఖలు చేయలేమని స్పష్టం చేశారు. 2013 లో తొలగించిన నిబంధన ప్రకారం హైకోర్టులో రిట్ దాఖలు చేయవచ్చని, అయితే వాటి పరిధి పరిమితంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ట్రిబ్యునల్ ఆదేశాలలో 99శాతం సమర్థింపబడుతున్నాయని అమిత్ షా వివరించారు.డిఎంకె నిరసన –నల్లదుస్తులు వక్ఫ్ సవరణబిల్లుకు వ్యతిరేకంగా డిఎంకె నాయకులు, సభ్యులు నల్లదుస్తులు ధరించి నిరసన తెలిపారు. బిల్లు ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ, రాష్ట్ర అసెంబ్లీలోనూ పార్టీ సభ్యులు నల్ల దుస్తులు ధరించి నిరసన



తెలిపినట్లు డిఎంకె ఎంపీ టీఆర్ బాలు తెలిపారు.వక్ఫ్ బిల్లును వేం వ్యతిరేకిస్తున్నాం. బిల్లు అమోదానికి వ్యతిరేకంగా పార్లమెంటు ఉభయ సభల్లో తాము నల్లదుస్తుల ధరించి నిరసన తెలుపుతున్నట్లు బాలు స్పష్టం చేశారు.

బిల్లును వ్యతిరేకించిన టిఎంసీ

వక్ఫ్ సవరణబిల్లును తృణమూల్ కాంగ్రెస్ కూడా వ్యతిరేకించింది. బిల్లుపై టీఎంసీ ఎంపీ నదిముల్ హక్ మాట్లాడుతూ, వక్ఫ్ ను సృష్టించే ముందు ఒక వ్యక్తి కనీసం ఐదు ఏళ్లు ఇస్లాంను ఆచరించాలనే నిబంధనను ప్రశ్నించారు. ఇది రాజ్యాంగ విరుద్ధం అని, ఆర్టికల్ 14ను ఉల్లంఘిస్తోందని దుయ్యబట్టారు. ఒక వ్యక్తి ముస్లిం ఎవరు ధృవీకరించాలని నిలదీశారు. ఇది సమానత్వ సూత్రాలకు విరుద్ధం అని నదిముల్ హక్ స్పష్టం చేశారు.

# ఇది హెచ్‌సియు విద్యార్థుల విజయం : కెటిఆర్

అమృత్ తెలంగాణ: కంచ గచ్చిబౌలి పర్యావరణ పరిరక్షణ కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు. ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల విజయం అని అభివర్ణించారు. విద్యార్థుల నిస్వార్థ నిరంతర స్ఫూర్తివంతమైన పోరాటం వల్లనే ఈ సానుకూల తీర్పు వచ్చిందని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల పరిరక్షణ కోసం మద్దతు ఇచ్చిన పర్యావరణ ప్రేమికులు, సామాజిక కార్యకర్తలు, సెలబ్రిటీలు, మీడియా, సోషల్ మీడియా



మిత్రులకు కెటిఆర్ విద్యార్థుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

# 25000 టీచర్ల నియామకాలను రద్దు చేసిన సుప్రీం

ఢిల్లీ: అమృత్ తెలంగాణ: పశ్చిమ బెంగాల్లో 2016లో చేపట్టిన 25000 టీచర్ నియమకాలను సుప్రీంకోర్టు రద్దు చేసింది. భారత దేశ ఉన్నత న్యాయ స్థానంలో మమతా బెనర్జీ ప్రభుత్వానికి ఎదురు దెబ్బతగిలింది. 25000 వేల టీచింగ్ నాన్ టిచింగ్ సాఫ్ట్ నియామకాలను 2024లో కోల్‌కతా హైకోర్టు రద్దు చేసిన విషయం తెలిసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్ధించింది. హైకోర్టు తీర్పులో జోక్య చేసుకునేందుకు సరైన కారణాలు కనిపించడంలేదని పేర్కొంది. దీనికింద ఉద్యోగాలు సాధించిన టీచర్లు తమ వేతనాన్ని తిరిగి ఇవ్వాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తెలిపింది. టీచర్ల నియామక ప్రక్రియ అత్యంత కలుషితమైందని, కళంకమైనదని అభివర్ణించింది.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజరిగిన సమావేశంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఈనెల 27వ తేదీన వరంగల్ లో 10 లక్షల మందితో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణపై ఈరోజు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో కేసీఆర్ గారు నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లా ముఖ్యనేతల సమావేశానికి గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ లో ఈనెల 27న జరిగే బహిరంగ సభ గురించి కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకృష్ణ పాడిన పాటను కేసీఆర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాటు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లా నేతలు పాల్గొన్నారు.

## అదిలాబాద్ జిల్లా కలెక్టర్ ను కలిసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ వ్యవసాయ మార్కెట్ యార్డులో గల సమస్యలు మరియు అమాలీల సమస్యల అతిత్వరలో పరిష్కరించాలని మరియు జొన్నలు కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయాలని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోడ్డు గంగారెడ్డి, జైనథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, మరియు ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాడే ఉత్తం ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేష్ కలెక్టర్ కలిసి చర్చించడం జరిగింది. కలెక్టర్ సానుకూలంగా స్పందించి వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమస్యలు మరియు జొన్నల కొనుగోలు కేంద్రాలు అతి త్వరలో ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం.ఆడే గజేందర్

ఆడే గజేందర్ నేరగొండ మార్చి 22 అమృత్ తెలంగాణ: అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసినందుకు బీసీ బిడ్డగా ముద్ర పడ్డాడని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సీఎం చిత్రపటానికి ఆడ గజేందర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాలాభిషేకం చేశారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై రాష్ట్రంలో ప్రజలు ఆశాదనాలు సంబరాలు జరుపుకుంటున్నారని నిరుద్యోగ యువతీ యువకులకు రాజు వికాస్ పథకం ఎంతో ఉపయోగపడుతుందని ఈ పథకంతో నిరుద్యోగులు ఉపాధి పొందుతారని అన్నారు బిసి బిల్లు రాజీవ్ వికాస పథకంతో బీసీలకు బీసీ బాంధవుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎలేటి



రాజశేఖర్ రెడ్డి, ఆడే వసంతరావు, యువ నాయకుడు బద్దం పోతారెడ్డి, కపిల్, నారాయణ, రాజు గౌడ్, సింగారపు స్వామి, తీగల విలాస్, గంధం నవీన్ ఎండి సద్దాం కాంగ్రెస్ కార్యకర్త నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు..



దొడ్డి కొమరయ్య జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

నిర్మల్ జిల్లా ఏప్రిల్ 3 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ వేగుచుక్క రైతంగా సాయుధ పోరాటంలో రజాకార్ల తుటకు ఏదురోడ్డి అసువులు బాసిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి నిర్మల్ జిల్లా బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సముదాయంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రంలో జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు, కురుమ జిల్లా అధ్యక్షులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.




దొడ్డి కొమరయ్య జయంతి వేడుకల్లో నాయకులు

## శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,



శ్రీరామనవమి భజన వేడుకల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు



శ్రీరామనవమి వేడుకల్లో భక్తులతో ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా భైంసా ఏప్రిల్ 3 అమృత్ తెలంగాణ బైంసా మండలం లోని కామోల్ గ్రామం లో శ్రీ రామ నవమి ఉత్సహాలు ఘనంగా జరుగుతున్నాయి. సుమారు 175 మంది భక్తులు గ్రామస్థులు శ్రీ రామ దీక్షలో పాల్గొన్నారు . గ్రామంలో మహిళలు, పురుషులు, యువకులు శ్రీరామ నమ స్మరణతో గ్రామం మారుమొగుతుంది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి, రామభక్తులు మరియు టెంపుల్ కమిటీ సభ్యులు, VDC సభ్యులు పాల్గొన్నారు

## మాతా, శిశు మరణాలు నియంత్రించడమే అమ్మరక్షిత కార్యక్రమం లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమ్మరక్షిత కార్యక్రమం అమలు తీరుపై వైద్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలల వారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నేటివరకు నమోదు చేసుకున్న గర్భిణులకు సంబధించిన వివరాలు, వారిలోని ప్రమాదకర ఆరోగ్య స్థితి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గర్భస్థ మహిళల మరణాలు తగ్గించేందుకు ప్రత్యేకంగా అమ్మరక్షిత కార్యక్రమం ప్రారంభించామన్నారు. ప్రమాదకర ఆరోగ్య స్థితిని కలిగియున్న గర్భిణులకు తగిన మందులను ఇవ్వాలన్నారు. అంగన్వాడిల ద్వారా గర్భిణులకు నాణ్యమైన పోషకాహారం అందించాలన్నారు. ఎఎన్ఎం, ఆశాలు ఎప్పటికప్పుడు గర్భిణుల ఆరోగ్య స్థితిగతులు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. వైద్యులు ప్రమాదకర ఆరోగ్య స్థితిని కలిగియున్న గర్భిణుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, జిల్లాలో గర్భిణుల, నవజాత శిశువుల మరణాలు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో రాజేందర్, వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాస్, సురేష్, సౌమ్య, రవీందర్ లు ఇతర



అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలిసిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్


**బాసర టు మాహూర్ జాతీయ రహదారి నిర్మాణానికి నిధులు ఇవ్వండి**

**ముధోల్ నియోజక వర్గానికి సి. ఐ. ఆర్. ఎఫ్. నిధులు ఇవ్వాలని వినతి**

**బాసర బాసర వంతెన వద్ద ఆత్మహత్య నివారణకు రక్షణ కంచె ఏర్పాటు చేయండి**

**ఢిల్లీలో కేంద్రమంత్రి తో ఎమ్మెల్యే**

నిర్మల్ జిల్లా ముధోల్ ఏప్రిల్ 3 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గురువారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ని కలిశారు. మొన్న అసెంబ్లీ సమావేశాల్లో బాసర నుండి మహూర్ కు జాతీయ రహదారి కీ అనుసంధానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలు పంపాలని కోరిన విషయం విధితమే. అందులో భాగంగా జాతీయ రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. ముధోల్ నియోజకవర్గం లో రోడ్ల అభివృద్ధికి పెద్ద మొత్తంలో సిఐఆర్ఎఫ్ నిధులు కేటాయించాలన్నారు. అదేవిధంగా బాసర



కేంద్రమంత్రి నితిన్ గడ్కరి నీ కలిసిన ఎమ్మెల్యే రామారావు పటేల్

వంతెన ఆత్మహత్యలకు నిలయంగా మారిన తరుణంలో నిధులు కేటాయించి రక్షణ కంచె ఏర్పాటు చేయాలన్నారు. ఎమ్మెల్యే తో పాటు కేంద్ర మంత్రిని కలిసిన వారిలో బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపి. నగేష్,అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు. ఉన్నారు.

## చలో జోడెన్ ఘాట్ కు తరలి పోదాం,,ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడంగణేష్ పిలుపు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ,రాష్ట్ర మహా సభలను ఏప్రిల్ 12,13,14 తేదీలలో కొమురం భీమ్, ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి మండలం కొమురం భీమ్ యుద్ధ భూమి జోడేఘాట్ లో, నిర్వహించడం జరుగుతుంది ఈ రాష్ట్ర మహా సభలకు తెలంగాణ రాష్ట్రము లోని,అన్నీ జిల్లాల మండల కమిటీ డివిజన్ కమిటీ జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ బాధ్యతలు మరియు అనుబంధ సంఘాలు తుడుందెబ్బ నాయకత్వం హాజరై ఆదివాసీల అస్తిత్వం పై కొనసాగుతున్న దమణ కాండకు వ్యతిరేకంగా పోరాటాలు చేసందుకు భవిష్యత్ కార్యాచరణ చేయాలనీ ఆదివాసీల,మనుగడ ను కోల్పోతున్న,ఆదివాసీ సమూహాన్ని చైతన్య పరచి భారత రాజ్యాంగం లోని ఆదివాసీ హక్కులు,చట్టాలను జి, ఓ లు అమలు జరిగేందుకు దశల వారిగా ఉద్యమాలు కొనసాగించాలని, రాష్ట్రము లో ఆదివాసీల భవిష్యత్ తీవ్ర నిరాశ కు గురైందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేస్తున్నాయని,ఆదివాసీల భూములు పరాయి కర్ణకు గురైనయని,ఆదివాసీలకు విద్యా,ఉద్యోగ,ఉపాధి అభివృద్ధి రంగాలలో ఎలాంటి పురోగతి లేదని,రాజకీయ పార్టీలు కేవలం ఆదివాసీలను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నాయని, రాష్ట్రము లోని ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్య లను చట్ట సభల్లో ఏకరువు పెట్టవల్సిన ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలం అయినారని,ఆదివాసీల పై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టెందుకు ఆదివాసులు సంసిద్ధం కావాలని సంకల్పిస్తూ జోడెన్ ఘాట్ లో తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలను



ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈ మహా సభల కరపత్రలను ఈరోజు కొమురం భీమ్ కాలనీలో విడుదల చేశారు ఈ యొక్క రాష్ట్ర మహాసభలకు తెలంగాణ రాష్ట్రంలోని తుడుం దెబ్బ రాష్ట్ర జిల్లా మండల అనుబంధ సంఘాల నాయకులందరూ అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతున్నాం

గోడం గణేశ్ తుడుందేబ్బ రాష్ట్ర కో కన్వీనర్ వేట్టి మనోజ్ తుడుందేబ్బ జీల్లా ప్రదాన కార్యదర్శి అదిలాబాద్ లసలాం వరుణ్ ల ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అదిలాబాద్ ఆత్రం గణపతి డివిజన్ ఉపాధ్యక్షులు వేద్మ ముకుంద్ మండల అధ్యక్షులు జుగదిరావు బింరావు గోవిందరావు చందు మరియు తదితరులు పాల్గొన్నారు

## పౌర విమానయాన శాఖ మంత్రిలి కింజారపు రామ్మోహన్ నాయుడుకి సన్మానం చేసిన అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ జిల్లాలో ప్రతిపాదిత పౌర విమానాశ్రయానికి భారత వైమానిక దళం ఆమోదం తెలపడం పట్ల జిల్లా శాసనసభ్యులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా అదిలాబాద్ విమానాశ్రయానికి భారత వైమానిక దళం నుంచి అనుమతులు ఇప్పించినందుకు కృతజ్ఞతగా పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుని గురువారం జిల్లా ఎమ్మెల్యేలు కలిసి ఘనంగా సత్కరించారు వీలైనంత త్వరగా అదిలాబాద్ విమానాశ్రయం అభివృద్ధి చేసి పౌర విమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు దీంతోపాటు వాయుసేన శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని వారు కోరారు .. అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గేడెం నగేష్ . మహేశ్వర్ రెడ్డి పాయల్ శంకర్ రామారావు పటేల్ పాల్వాయి హరీష్ బాబు ఉన్నారు



కేంద్ర మంత్రి కి సన్మానం చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

## వ్యవసాయ విజ్ఞాన వేదికగా అశ్వారావుపేట కళాశాల

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల వ్యవసాయ విజ్ఞాన వేదికగా రూపొందుతుంది. ఈ కళాశాల విద్యార్థులు పరిశీలన,పరిశోధనార్ధం కళాశాల ప్రాంగణం సాగు చేస్తున్న అనేక పరిశోధనా పంటలు మెరుగైన ఫలితాలు ఇవ్వడం తో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పలుమార్లు ఈ క్షేత్రాలను సందర్శించడం తో బహు ప్రచారం జరిగింది. దీంతో ఔత్సాహిక రైతులు,పలు పాఠశాలల,కళాశాల విద్యార్థులు సందర్శించడం తో విశేష ఆదరణ లభిస్తుంది.

## వ్యాధి సోకిన మొక్కలను ధ్వంసం చేయాలి

అశ్వారావుపేట : ఆయిల్ ఫాం సాగు చేసే రైతులకు నాణ్యమైన మొక్కలు నే సరఫరా చేయాలని జిల్లా ఉద్యానాధికారి జంగా కిషోర్ ఆయిల్ఫెడ్ డీవో నాయుడు రాధా క్రిష్ణ ను ఆదేశించారు. క్వారెంటైన్ నిబంధనలకు అనుగుణంగా మొక్కల పెంపకంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. మండలంలోని నారంవారిగూడెం లో గల ఆయిల్ఫెడ్ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో ఆయిల్ ఫాం నర్సరీ ని గురువారం ఆయన తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ముక్కల నాణ్యతను పరీక్షించారు. కల్లింగ్ (రోగ గ్రస్తం )మొక్కలను నర్సరీ నుండి వేరు చేసి ఎప్పటికప్పుడు ధ్వంసం చేయాలని సూచించారు. గుర్తించిన కల్లింగ్ పామాయిల్ మొక్కలను ధ్వంసం చేయించారు.నాణ్యత లేని మొక్కలను రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ పంపిణీ చేయవద్దని చెప్పారు.దీర్ఘకాలిక పంట అయిన ఆయిల్ ఫాం సాగుతో రైతులకు ఎటువంటి సాగు ఇబ్బందులు ఉండొద్దని, అందుకే ముందుగానే మొక్కల నాణ్యతను పరిశీలించాలని చెప్పారు.నర్సరీ నిర్వాహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. 13771 మొక్కలు ధ్వంసం - డీవో రాధా క్రిష్ణ మొత్తం 3 లక్షల 17 వేలు మొక్కల్లో 4506 నాణ్యత లేని,9265 వ్యాధి సోకిన మొక్కలను మొత్తం 13,771 మొక్కలను గుర్తించి ధ్వంసం చేసామని ఆయన తెలిపారు.

# జై బాపు జై భీమ్ జై సంవి ధన్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



అంబేద్కర్ విగ్రహం ముందు ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఏప్రిల్ 3 అమృత్ తెలంగాణ ఏఐసీసీ పిలుపు మేరకు మరియు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్, ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు,నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ఆదేశాల మేరకు ఈ రోజు లోకేశ్వరం మండలం లోని బాగాపూర్ గ్రామం లో జై బాపు జైభీమ్ జై సంవిధన్ కార్యక్రమం లో పాల్గొన్నా ముధోల్ మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డిలి ఈ కార్యక్రమం లోకేశ్వరం మండల ఇంచార్జి నిర్మల్ మాజీ ఎంపీపీ రమేశ్వరరెడ్డి మండల్ కన్వీనర్ సుదర్శన్ రెడ్డి, పిఎస్ ఎస్ అధ్యక్షులు రత్నాకర్ రావు, మాజీ ఎంపీపీ భోజన్న,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సమరసింహారెడ్డి,నర్సారెడ్డి, జిల్లా ST సెల్ అధ్యక్షులు నర్సయ్య, భోజరెడ్డి, ముధోల్ బ్లాక్ అధ్యక్షులు ముత్యం రెడ్డి, శంకర్ చంద్రే, శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు షఫీ మండల కార్యకర్తలు మరియు గ్రామ VDC అధ్యక్షులు మరియు VDC సభ్యులు, మాజీ గ్రామ పంచాయతీ మెంబర్ లు మహిళలు, యువకులు పాల్గొన్నరు. అంబేద్కర్ గారు వ్రాసిన రాజ్యాంగం భగవత్ గీత ఖురాన్ లాంటిది దీన్ని మార్చేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయి ఈ ప్రయత్నలను అడ్డుకొనే బాధ్యత భారతదేశం లో ఉన్న ప్రతి పౌరుడిది అన్నారు.ఆతరువాత ఇటీవల మంజూరు అయినా ఇందిరామ్మా ఇండ్ల కట్టడాలను పర్యవేక్షించారు.

# పోలీస్ అక్క ప్రోగ్రాం లో భాగంగా పోక్సో మరియు అత్యాచార బాధితులకు మేమున్నాం అంటూ భరోసా కల్పించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ పోలీస్ అక్క ప్రోగ్రాం లో భాగంగా జిల్లాలో గతం లొ పోక్సో కేసు బాధితులు మరియు అత్యాచారానికి గురి అయిన బాధితులకు మేమున్నాం అని భరోసా కల్పిస్తూ భరోసా నిధుల నుండి అట్టి బాధిత మహిళలకు , మైనర్ ఆడ పిల్లలకు ఆర్థిక సహాయాన్ని అందించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్. ఈ రోజు జిల్లా ఎస్పీ ముఖ్య కార్యాలయం లో మొత్తం 9 అత్యాచార మహిళా బాధితులకు ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ..

బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉంటుందని వేదింపులు, అత్యాచారం, బాధిత మహిళలకు, పిల్లలకు ఒకే చోట మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజికల్ సమస్యలను ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ రాష్ట్ర పోలీసు ఉమెన్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగినది అని అన్నారు. మహిళల భద్రతకు భరోసనిస్తూ, బాధిత మహిళలను, పిల్లలను హక్కున చేర్చుకొని, కొండంత ధైర్యాన్నిస్తూ, మహిళలు, పిల్లల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా భరోసా సెంటర్ సేవలు అందిస్తుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ అన్నారు. గతంలో చిన్న చిన్న మనస్పర్థలతో దూరంగా ఉంటున్న కుటుంబాలకు బరోసా సిబ్బంది తో కౌన్సిలింగ్ ఇచ్చి సుమారు 50 కి పైగా కుటుంబాలని కలపటం జరిగింది. జిల్లాలో మహిళల భద్రత కోసం వారి వెన్నతో ఉంటూ షి టీమ్, బరోసా సిబ్బంది తో మహిళల భద్రత కోసం నిరంతరం జిల్లా పోలీస్ సిబ్బంది పని చేస్తున్నారు. ముఖ్యంగా కోర్టు లో విచారణ లో ఉన్న పోక్సో మరియు అత్యాచార కేసులను నిరంతరం ఒక ప్రత్యేక పోలీస్ అధికారులతో ఎస్పీ సూచనలతో అపరాధులకు శిక్షలు పడేవరకు ప్రాసిక్యూషన్ అధికారుల సహాయంతో సాక్షులను ప్రవేశపెట్టి నేర నిరూపణ చేయటం జరుగుతుంది. దీని ఫలితంగా గత సంవత్సరం జనవరి నుండి ఇప్పటి వరకు 9 కేసుల్లో నేర నిరూపణ అయ్యి దోషులకు శిక్షలు పడ్డాయి అని తెలియజేసారు. ఇటువంటి కేసుల పర్యవేక్షణ కోసం ఆదిలాబాద్ కోర్టు లో జిల్లా నుండి ఒక పర్యవేక్షణాధికారిని నియమించటం జరిగింది. జిల్లాలో మహిళలపై అఘాయిత్యాలు చాలా తగ్గుముఖం పట్టాయని అన్నారు. కార్యక్రమం లో నిర్మల్ జిల్లా ఎస్పి తో పాటు భరోసా ఇన్చార్జి మహిళా ఎస్ఐ పెర్సిస్, భరోసా సిబ్బంది జ్యోతి, శిరీష, స్వప్న, సుమలత పాల్గొన్నారు

# జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశానికి హాజరైన జిల్లా ఇన్చాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్మాస్ ఖాన్, రాష్ట్ర కార్యదర్శి మధుకర్ యాదవ్....






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశం ఘనంగా గురువారం మావల మండల కేంద్రంలోని తిరుమల క్లాసిక్ గార్డెన్ లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్మాస్ ఖాన్, రాష్ట్ర కార్యదర్శి అమ్ముల మధుకర్ యాదవ్ లు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువతకు పెద్దపీట వేస్తుందని,పార్టీలో చురుగ్గా పాల్గొనే ప్రతి యువకుడికి అనేక అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ళు మహాలక్ష్మి పథకం,రైతు బంధు రాజీవ్ యువ వికాసం,సన్నబియ్యం" వంటి పథకాలను ప్రజలకు సమగ్రంగా తెలియజేయాలని,కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ప్రతి మండల స్థాయిలో యూత్ కాంగ్రెస్ కమిటీలను మరింత శక్తివంతం చేయాలని,యువతను పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యం చేయాలని తీర్మానించారు. సమాజంలోని సమస్యలను యువ నాయకులు ముందుకు తీసుకెళ్లాలని,ప్రజాసేవే తమ లక్ష్యంగా మెలగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శాంతన్ రావ్,జిల్లా ఉపాధ్యక్షుడు అర్ఫత్ ఖాన్, జీ ఎస్ నాగరాజు , అసెంబ్లీ అధ్యక్షులు నాహిద్,బోథ్ అసెంబ్లీ ప్రెసిడెంట్ పోతారెడ్డి,ఆదిలాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు సుగత్,రంజిత్ రెడ్డి,అన్ని మండలాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాలశక్తి కార్యక్రమం నిర్వహణపై సంబంధిత అధికారులతో ఆవె సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన పలు రకాల వైద్య పరీక్షలు, గుర్తించిన అనారోగ్య సమస్యలు, అందిస్తున్న ప్రత్యేక పోషక ఆహార వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించి హెల్త్ కార్డులను రూపొందించి, ఎప్పటికప్పుడు వాటిలో విద్యార్థుల ఆరోగ్య వివరాలను నమోదు చేయాలన్నారు. పౌష్టికాహార లోపం గుర్తించిన విద్యార్థులకు ప్రత్యేక పౌష్టికాహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. వేసవి సెలవుల్లో పోషకాహారం లోపం ఉన్న విద్యార్థులకు పౌష్టికాహారం, మందులు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్థిక అక్షరాస్యత పై విద్యార్థులందరికీ అవగాహన కలిగేలా క్షేత్రస్థాయిలో విద్యార్థులను అవగాహనా కల్పించాలన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులచే విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని చారిత్రాత్మక ప్రదేశాలకు విహారయాత్రలకు తీసుకువెళ్లాలని, ప్రతి పాఠశాలలో సూచనలు, ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేసి, సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఈఓ పి. రామారావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. రాజేందర్, ఎల్. డి. ఎం రామ్ గోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ రాజర్షి షా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్ తో కలసి గురువారం అటవీ శాఖ క్లియరెన్స్ రోడ్స్ బిల్డింగ్స్ పై అటవీ, పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్, ఐటిడిఎ డిఇపిలతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆర్ అండ్ బి,ee pr, ట్రైబల్ లో ఉన్న రోడ్లు, భవనాల నిర్మాణాల అనుమతుల పై మండలాల వారిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఎ చట్టం 2006 ప్రకారం అనుమతిని జారీ చేయడానికి సాధ్యమయ్యే సెక్షన్ 3-2 కింద ప్రతిపాదనలను డిఎఫ్ఓకు వారంలోగా సమర్పించాలని, సమర్పించాల్సిన మిగిలిన ప్రతిపాదనల కోసం అటవీ క్లియరెన్స్ పొందేందుకు పరివేష్ పోర్టల్లో fca చట్టం కింద ప్రతిపాదనలను సమర్పించడానికి ఆసర్ ఏజెన్సీల కు తెలిపారు. ఇప్పటికే అనుమతులు జారీ చేసిన ప్రతిపాదనల కోసం వెంటనే పనులు పూర్తి చేసేందుకు యూజర్ ఏజెన్సీలు చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్వాడి కేంద్రాలలో పెండింగ్ ఉన్న నిర్మాణ పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో 200 అంగన్వాడి కేంద్రాలలో టాయిలెట్స్ నిర్మాణ పనుల పై మండలాల వారీగా ఆరా తీశారు. ట్రైబల్ వెల్ఫేర్ లో 87 మంజూరు కాగా 71 పూర్తి చేయడం జరిగిందని, DPRE-PIU ద్వార 94 మంజూరు కాగా 44 పూర్తి చేయడం జరిగిందని, TGEWIDC ద్వారా 19 మంజూరు కాగా 11 పూర్తి చేయడం జరిగిందని, మిగితా బ్యాలెన్స్ వేసవి ఎండింగ్ లోగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,deo ఐసిడిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.



జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్కోచ్ అవార్డు అందుకున్న సందర్భంగా అంగన్వాడి టీచర్ల సంఘం నుండి రాధ, అంగన్వాడి టీచర్లు గురువారం జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మరువలేనిదని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి అదనపు కలెక్టర్, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధ్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమురయ్య ముఖ్య భూమిక చేశాడని గుర్తు చేశారు. ఇటువంటి గొప్ప త్యాగధనులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. బడుగు బలహీన వర్గాల హక్కులను కాపాడడం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప వ్యక్తి దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతులు అధికారికంగా నిర్వహించడం గొప్ప అభినందనీయమని పోరాట గాథలు భవిష్యత్తు తరాలు తెలుసుకుంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, మైనార్టీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం, పలు కుల సంఘాల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం'..



జన్నారం :అమృత్ తెలంగాణ: సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎస్కే అబ్దుల్లా అన్నారు. ముందుగా ఆ గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను ఆవిష్కరించారు. గురువారం మండలంలోని పైడిపల్లి గిరిజన గ్రామంలో పర్యటించి అక్కడి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో మంచినీరు రోడ్డు విద్యుత్ సౌకర్యం లేదన్నారు. గ్రామంలో ఉన్న పేద గిరిజనులకు రేషన్ కార్డులు, పెన్షన్లు రావడం లేదన్నారు. చాలామందికి జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పని జాబ్ కార్డులు లేవన్నారు. గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నారు. గ్రామంలో ఉన్న గిరిజనుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన చేస్తామన్నారు.

# సన్న బియ్యం పంపిణీ..



జన్నారం :అమృత్ తెలంగాణ: మండలంలోని రేండ్లగూడ, కలమడుగు గ్రామాలలో వేరువేరుగా గురువారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదవారికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని, ప్రారంభించారు. సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..ఇకనుంచి ప్రతి రేషన్ షావ్ లో సన్న బియ్యం అందిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు వాటిని పేద ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ , పిఎసిఎస్ చైర్మన్అల్లం రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, తాజా మాజీ ఎంపిటిసి దాముక మమత కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు సుభాష్ రెడ్డి, అల్లం వెంకటరాజం , సాగర్ గౌడ్ చెట్పల్లి గంగయ్య, వెంబడి శేఖర్, డీలర్ కే. శ్రీనివాస్ ,కొత్తపల్లి అశోక్ కుద్బోధిన్,రాజన్న,దాముకకరుణాకర్, మహిళలు, ప్రజలు, పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

గంజాయి మరియు మాదకద్రవ్యాలను పూర్తిగా అరి కట్టాలి.
ఫోక్సో కేసుల విచారణను సరైన సమయంలో పూర్తి చేయాలి.
దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీటు దాఖలు చేయాలి.
ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన కేసుల ప్రస్తుత స్థితిగతులపై జిల్లా ఎస్పీ ఆరా తీశారు. సిబ్బంది దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులలో నిజాయితీగా బాధితులకు న్యాయం చేకూరే విధంగా దర్యాప్తు పూర్తి చేసి కోర్టుల నందు చార్జి షీటు దాఖలు చేయాలని తెలిపారు. ముఖ్యంగా పోక్సో కేసులలో నిర్ణీత సమయాలలో దర్యాప్తు పూర్తి చేసి నివేదిక సమర్పించాలని తెలిపారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఆసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపే దిశగా ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా గంజాయి మాదకద్రవ్యాలను జిల్లాలో పూర్తిగా అణిచివేయాలని తెలిపారు. గంజాయి స్మగ్లర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గంజాయి పండించే వారిపై ప్రభుత్వం పథకాలు రాకుండా నివేదికలు అందించాలని తెలిపారు. గ్రామాలలో సందర్శిస్తూ ప్రజలకు మాదకద్రవ్యాల యొక్క అనర్థాలపై వివరించాలని తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న పోలీసు మీకోసం అనే కార్యక్రమాన్ని ప్రతివారం ఒక్కో గ్రామంలో ఏర్పాటు చేస్తూ ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ, ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నూతన సైబర్ క్రైమ్ ల పై, నూతన చట్టాల పై, ఆసాంఘిక కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్యపరచాలని సూచించారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న గ్రేవ్ కేసులు, నాన్ గ్రేవ్ కేసులు, పోక్సో కేసులు, అండ్ ఇన్వెస్టిగేషన్ కేసులపై విచారణ జరిపి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ నందు రిసిప్షన్ లిస్టులో పాత్ర కీలకంగా వ్యవహరిస్తుందని బాధితులకు సరైన న్యాయం, సరైన సమయంలో అందించే విధంగా సిబ్బంది పనితీరు మెరుగుపరచాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి విధులను పర్యవేక్షిస్తూ కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ సాక్షులను హాజరు పరచడంలో కోర్టులలో నిందితులకు సరైన శిక్షలు పడే విధంగా తన వంతు పాత్రను నిజాయితీగా నిర్వహించాలని సూచించారు. హైవే దాబాలలో అసాంఘిక కార్యకలాపాల నిర్వహించకుండా పర్యవేక్షించాలన్నారు. హైవేలలో ప్రమాదాలను నివారించడానికి హెూల్డప్ ఏరియాలను గుర్తించి అందులోనే లారీలు వేచి ఉండేలా, రోడ్లపై పార్కింగ్లు చేయకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా విడిసిలు ఎలాంటి ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు(బెల్ట్ షాపులు, కళ్ళు దుకాణాలు) అనుమతులు ఇవ్వకుండా, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా, అక్రమ వసూళ్లకు పాల్పడకుండా చూడాలన్నారు. పట్టణంలో ప్రత్యేకంగా నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేసి నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. రాత్రి సమయాలలో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తుల వేలిముద్రలను సేకరించి ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, సిఐలు బి సునీల్ కుమార్, కరుణాకర్, శ్రీనివాస్, ప్రనయ్ కుమార్,

# రాజ్యాంగ ఫలాలు పొందడం ప్రతి పౌరుడి హక్కు..



సారంగాపూర్ :అమృత్ తెలంగాణ: దేశంలోని పౌరులందరికీ రాజ్యాంగ ఫలాలు అందాలని, బీజేపి మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తూ, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయ వాది అల్లూరి మల్లారెడ్డిగారు నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉప అధ్యక్షురలు అల్లూరి కృష్ణ వేణి అన్నారు. గురువారం రోజున మండల తాంద్ర, జి.ధోనిగమ్, కంకెట, గ్రామాలలో జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను ప్రారంభించారు. గ్రామాల్లోని వీధి వీధికి తిరుగుతూ బీజేపీ పార్టీ రాజ్యాంగాన్ని ఏ విధంగా అవమానపరుస్తుందో ప్రజలకు వివరించారు. దేశ సమగ్రతను కాపాడడంలో బీజేపీ రాజకీయాలు చేస్తోందని, న్యాయ్ భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ దేశ ఐక్యతను చాటి చెప్పారని అన్నారు. పార్లమెంట్ లో బీజేపీ నాయకులు రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ను అవమానపరిచారని, తక్షణమే అమిత్ షా క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర ద్వారా బీజేపీ చేస్తున్న అరాచకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తామని అన్నారు.


ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల అధ్యక్షులుబొల్లోజు నర్సయ్య, మార్కెట్ చైర్మెన్అబ్దుల్ ఆది, మార్కెట్ డైరెక్టర్లు పోత రెడ్డి, అహ్మద్ ముక్తార్, ప్రశాంత్ సారంగాపూర్ మండల సోషల్ మీడియ కన్వీనర్ సాక్ పెల్లి సురేందర్ కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాజీ సర్పంచ్ లు తదితరులు మూడు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# డ్రాగన్ బ్యూటీ క్రేజ్ తగ్గట్టుగానే..!



ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది ముఖ్యం అన్నట్టుగా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నాళ్లయ్యింది అన్నది కాదు. ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది హీరోయిన్స్ కి లెక్క ఉంటుంది. అలా చేస్తున్న సినిమాలతో సినిమా సినిమాకు తమ రేంజ్ పెంచుకునే వారిలో చాలామంది భామలు ఉండగా వారిలో కొత్తగా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ చేరింది. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో అమ్మడు నటించగా ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కి అదిరిపోయే మార్కులు పడ్డాయి. డ్రాగన్ ముందు వరకు కయదు రేంజ్ వేరు. ఆ సినిమా రిలీజ్ అయ్యాక కయదు లెవెల్ మారిపోయింది. డ్రాగన్ హిట్ తో యూత్ లో కయదుకి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఐతే డ్రాగన్ బ్యూటీ తన పాపులారిటీకి తగినట్టుగానే ప్లానింగ్ చేస్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో కాబట్టి ఈ సినిమా తప్పనిసరిగా కయదుకి మంచి హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇదిలాఉంటే అమ్మడు సోషల్ మీడియా లో కూడా సందడి చేస్తుంది. ఆడియన్స్ లో తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని మరింత పెంచుకునేలా చేస్తుంది కయదు లోహార్. అమ్మడు ఇలా ఫోటో షేర్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ అయితే కయదు అంటే చాలా క్రేజీగా ఉన్నారు. ఆల్రెడీ కయదు టాలెంట్ చూసి శ్రీవిష్ణు అల్లూరి సినిమాకు ఆమెకు తీసుకున్నాడు. కానీ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోవడంతో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. డ్రాగన్ సినిమా సక్సెస్ తర్వాత శ్రీవిష్ణు అల్లూరి సినిమా వీడియోస్ ట్రెండ్ అయ్యాయంటే కయదుకి తెలుగులో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఐతే పాపులారిటీ అందరికీ వస్తుంది కానీ దాన్ని సక్సెస్ ఫుల్ కెరీర్ గా మలచుకోవడంలోనే కథానాయికల క్లవర్ నెస్ ఆధారపడి ఉంటుంది. అందుకే కయదు కూడా మంచి ప్లానింగ్ తోనే సినిమాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి తెలుగులో అమ్మడికి వచ్చిన ఈ క్రేజ్ తో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేలా తన సినిమాల సెలక్షన్ ఉంటుందా లేదా అన్నది చూడాలి.

# రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు!



నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. స్వర్గంలోరంభ- ఊర్వశి- మేనక లను కొట్టే అందగత్తెలున్నారా? ఇంద్రుని కుమార్తెల అందచందాల సమ్మోహనానికి గురి కాని మగాడున్నాడా? .. కానీ ఇప్పుడు ఆ అభిప్రాయం మార్చుకుంటారు. ఇదిగో ఇక్కడ ఆ ముగ్గురిని తలదన్నే అప్సరస ప్రత్యక్షమైంది. ఒకే ఒక్క లుక్కు చాలు.. అల్ట్రా బ్యూటీ ముందు పోటీపడలేక రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు. పోటీ నుంచి నిరభ్యంతరంగా తప్పుకుంటారు. భారతీయ సినీపరిశ్రమలో దశాబ్ధ కాలంగా హవా సాగిస్తున్న మొరాకో బ్యూటీ నోరా ఫతేహి దేవతా సుందరి రూపంతో కుర్రకారు గుండెల్లో నిదురిస్తోంది. మతి చెడే అందంతో కవ్వించడంలోనే కాదు.. అద్భుతమైన డ్యాన్సింగ్ ప్రతిభతో హృదయాలను గెలుచుకుంది. నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. ప్రఖ్యాత బ్రైడ్స్ టుడే కవర్ పేజీ కోసం నోరా ఫోజులు గుబులు రేకెత్తిస్తున్నాయి. ఈ భామ వైట్ అండ్ బ్లాక్ డిజైనర్ డ్రెస్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆ నుదుటిన పాపిడిబొట్టు.. నల్లని కాటుక కళ్లు.. మెడలో వెండి హారం.. చూడగానే భారతీయ ట్రెడిషన్ ని ఎలివేట్ చేస్తుంటే, జడలో పది మూరల మల్ల చెండు సువాసనలు కుర్రకారును మత్తులోకి దించుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే...లారెన్స్ మాస్టార్ కాంచన చిత్రంలో నోరా ఫతేహి ఓ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా తాజా అప్ డేట్ తెలియాల్సి ఉంది. మరోవైపు రియాలిటీ షోల జడ్జిగాను నోరా పాపులరైంది.

# కిల్లింగ్ లుక్స్‌తో మిల్కీ బ్యూటీ



ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు కావస్తుంది. 2005లో శ్రీ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించడంతో పాటు ఎన్నో ప్రత్యేక పాటల్లోనూ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా మిల్కీ బ్యూటీ ఈమధ్య కాస్త స్లో అయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఈమె ఇప్పటికీ వరుసగా సినిమాలు చేయడంతో పాటు వెబ్ సిరీస్‌ల్లో నటించడంతో పాటు మ్యూజిక్ వీడియోలను సైతం వదలడం లేదు. ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఇలా అన్ని చోట్ల తన ప్రతిభను చూపిస్తూ తమన్నా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూనే ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో సినిమాల్లో నటించడం ద్వారా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూ వస్తుంది. స్కిన్ షో చేసిన పాత్రలతోనే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనూ నటించడం ద్వారా తమన్నాకు మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం ఈమె ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఆ సినిమాలో లేడీ అఘోరి పాత్రలో నటించడం ద్వారా సర్‌ప్రైజ్ చేయబోతుంది. అఘోరి పాత్రలో నటించేందుకు తమన్నా ఎలా ఒప్పుకుందంటూ కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి ఫోటో షూట్స్‌తో తమన్నా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంటుంది. ఈసారి మిల్కీ బ్యూటీ కవ్వించే చూపులతో చంపేస్తోంది. వయసు పెరిగినా కొద్దీ తమన్నా మరింత అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# సారీలో సెగలు పుట్టిస్తోన్న షామా సికిందర్!



బాలీవుడ్ టెంప్టింగ్ సంచలనం షామా సింకిందర్ హాట్ షో గురించి చెప్పాల్సిన పనిలేదు. నిక్కరేసినా..బికిని వేసినా..అందమైన చీర కట్టినా తనదైన మార్క్ ఎలివేషన్ తప్పనిసరి. చేతిలో సినిమాలు లేకపోయినా నెట్టింట క్రేజీ బ్యూటీగా వెలిగిపోతుందంటే? తనలో ఆ గ్లామర్ సీక్రెట్ అన్నదే కారణం. అందాల భామల్లో షామా షో మరింత ప్రత్యేకం. తనలో ఆ క్వాలిటీనే మిగతా భాలల నుంచి వేరు చేస్తుంది. యువత సహా పండు ముసలి వరకూ షామా హాట్ షోకి ఫ్లాట్ అయిపోవాల్సిందే. తాజాగా అమ్మడు మరోసారి సంప్రదాయ చీరకట్టులోనే చుక్కలు చూపిస్తుంది. ఇదిగో ఇక్కడిలా గులాబీ వర్ణం పువ్వుల డిజైన్ చీర మ్యాచింగ్ రవిక ధరించి వావ్ అనిపిపస్తుంది. చీరందమంతా షామా అందాల్లోనే దాగి ఉందా? అని ఆశ్చర్యం తప్పదు. సిగ్గులొలకబోస్తూ రెండు కళ్లు మూసుకుని పెదాలపై నవ్వుతో కుర్రాళ్లని అలా తొంగి చూసేలా చేయడం లేదు! ఒక ఫోటోలో అమ్మడి చెవులీలు హైలైట్ అని చెప్పాలి. డిజైన్ దిద్దులు అమ్మడి అందాన్ని మరింత ఫోకస్ చేస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే షామాలో సిసలైన అందాలు మరో ఎత్తుగా నిలుస్తున్నాయి. పైటలా సైడేసి అందాలు విందు చేసేసింది. షోల్డర్ లెస్ బ్లౌజ్ లో షామా ఎద అందాలు ఓ రేంజ్ లో మంటలు పుట్టిస్తున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com